## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని


# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఛక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

# శ్రీరంగ ఎస్సెస్

# మరదలు పిల్ల



# పెద్దలకు మాత్రమే

ఈ విశాల ప్రపంచం ఒక బడి అయితే అందులో సాధారణంగా పాఠాలు నేర్పించేది మరదలు, తను చదువు నేర్చుకుంటూ నేర్పిస్తూ గురువూ శిష్యుడులా ప్రవర్తించగలిగే ఏకైక స్వప్నం. అందుకే మరదలు అంటే అభిమానం అందరికీ, పులకింత కొందరికి.

* * *

సీత రేపటినించి హాస్టల్‌కి వెళ్ళిపోతుంది. గుండెలో గుబులు అలముకుంది కిషోర్‌కి.

ఖరీదైన పెర్సనాలిటీ ఉన్నా, అందమైన భార్య ఉన్నా, అతని కళ్ళు ఎప్పుడూ మరదలు మీదే ఉంటాయి.

అతని చూపులు ఆమెని ఛేదిస్తూన్నట్టుంటాయి.

లంగా వోణీలు పొందికగా అమరిన ఆమె శరీరాన్ని చూపులతోనే ఆరాధిస్తాడు.

ఖాళీ సమయాలలో కలలలోకి ఆమెని తెచ్చుకుని రొమాంటిక్ పులకింతలకు గురి అవుతూంటాడు.

భార్య పూట భోజనం అయితే మరదలు ఒక చిరుతిండి — అన్నది అతని సిద్ధాంతం. కానీ, దాన్ని బాహాటంగా చెప్పుకునేందుకు అతని స్టేటస్ అడ్డువస్తూంటూంది.

అతనికి అంతగా డబ్బులేకపోయినా, చాలా పరపతి ఉంది. అతనో — జెంటిల్మెన్.

అందుకే అతని చిరుతిండి గురించి చీకట్లో ఎవరికీ కనబడకుండా, తెలియకుండా ప్రయత్నిస్తుంటాడు.

సీతని లంగాలో, వోణీలో చూసినప్పటినుంచి అతనికి ఒకే ఒక గాఢమైన కోరిక ఆమెని గాఢంగా ఆలింగనం చేసుకోవాలని.

చాలా లౌక్యంతో ఎన్నో ప్రయత్నాలు చేసాడు.

''సీతా! నీకు కాలేజీ దూరంగా ఉందికదా సైకిలు నేర్పిస్తాను. రోజూ దానిమీద వెళ్ళిరా'' అన్నాడు.

కిషోర్ సైకిలుతోనే జీవితం మొదలుపెట్టాడు. ఇప్పుడు స్కూటర్ కొనుక్కుని సైకిలు ఒక మూలపడేసాడు.

సీత కాలేజీలో చేరుదామని అక్క దగ్గరకు వచ్చి మూడు నెలలైంది. కాలేజీలో చేరింది. ఇప్పుడు హాస్టలుకి వెళ్ళిపోతోంది.

ఆమె వచ్చిన మొదటి రోజునుంచే అతను ఆకర్షితుడయ్యాడు ఆమెపట్ల.

ఫ్రీగా, ఓపెన్‌గా మాట్లాడే సీతను అపార్థం చేసుకున్నాడు.

ముగ్గు మాపెట్ట సాగాడు.

కాని డైరెక్టుగా ఎప్పుడూ తన మనసులోని కోర్కెలు బయట పెట్టలేకపోయాడు. ఇండైరెక్టుగా అతనికి మాట్లాడడం చాతకాదు. అందుకే అతనికి అనిపించింది. తను తన కోర్కెలు తీర్చుకోవాలంటే ఒక ఇన్సిడెంట్ కావాలి. అది యాక్సిడెంట్‌లా అనిపించాలి.

అయిదేళ్ళ తర్వాత—అతని ప్లాన్స్ అమలు చేయడానికి సైకిల్ని వాడుకోవాలనుకున్నాడు.

ఆమెకి సైకిలు నేర్పిస్తూ, ఆమె పడిపోకుండా తను వెనక్కూర్చొని అవసరాన్నిబట్టి యాక్సిడెంటల్‌గా ఒక కౌగిలింత పొందాలని.

సీత 'వొద్దుబావా' అంది.

'ఎందుకు' అన్నాడు.

'నాకు సైకిలు వస్తుంది' అంది

వెంటనే అతని ముఖం చిన్నబోయింది.

మర్నాడు సీత సైకిలుమీద వెళ్ళబోయింది.

''ట్రాఫిక్ చాలా ఉందిలే. సైకిల్ వద్దు. స్కూటర్‌మీద దింపుతానురా'' అన్నాడు. స్కూటర్ మీద తను, వెనక సీటులో సీత — రోడ్డునిండా గొయ్యిలు—స్కూటర్ స్ప్రింగ్‌లు తగలడితే ఒక వందరూపాయలు ఇచ్చి రిపేరు చేయించుకుంటాను. సీత ఒక్కసారి తనమీద పడితే చాలు అందుకే తను కావాలని బండిని ఎత్తైన గోతిలో వేస్తాడు. జేబులో రెండువందలు పెట్టుకున్నాడు స్కూటర్ షాక్ ఎబ్జార్బర్స్ పోతే రిపేర్ చేయించుకోడానికి.

అతని సంతోషాన్ని పాడుచేస్తూ సీత క్లాస్‌మేట్స్ ఇద్దరు వచ్చారు. 'అందరం కలిసి బస్‌లో వెళ్ళిపోతాం ఈ రోజునుంచి'' అంది సీత.

కిషోర్ నీరు గారిపోయాడు.

ఆ రోజు అతను బాత్‌రూంలో స్నానం చేస్తున్నప్పుడు అతనికి ఒక బ్రహ్మాండమైన అయిడియా

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

వచ్చింది. వెంటనే బాత్‌రూం గొళ్ళాన్ని విరగ్గొట్టేశాడు. సీతా ఈ రోజునుంచి ఎలా తప్పించుకుంటావో నేను చూస్తాను. కౌగిలికాకపోయినా ఒక్కసారి నిన్ను స్నానం చేస్తూ చూస్తే చాలు జీవితం ధన్యం అయిందనుకుంటాను" అన్నాడు.

సీత బాత్‌రూంలోకి వెళ్ళింది.

గడియ పెట్టబోయింది.

ఒక గంటకిందటిదాకా పోతులా ఉన్న గొళ్ళెం ఊడిపోయి కనిపించింది.

అక్కని అడిగింది 'బాత్‌రూం గొళ్ళెం ఎలా ఊడిందని' 'తెలియదు.

అప్పుడు వచ్చింది సీతకి అనుమానం.

వెంటనే ఆమెకు ఆమె బావ చేష్టలు అన్నీ ఒక్కసారి మెదిలేయి మనసులో. తనను తన్ను ఇంకా చిన్నపిల్లలా అనుకోవటంలేదు బావ

ఇకనుంచి తను జాగ్రత్తలో ఉండాలని అనుకుంది.

కాని దానికిముందు తన అనుమానం "నిజం అవునో కాదో నిర్ధారణ చేసుకోవాలి" అనుకుంటూ 'అక్కా నేను బాత్ రూంలోకి వెళుతున్నాను' అంది బావకు వినపడేటట్టు.

వాంటింట్లోవున్న అక్క సరే అంది.

సీత బాత్‌రూంలోకి వెళ్ళి నీళ్ళ నల్లా తిప్పి వెంటనే ప్రక్కగదిలో నక్కి బాత్‌రూం తలుపునే చూడసాగింది.

సరిగ్గా ఒక్క నిముషం దాటకుండానే బావ ఏ రుగా బాత్ రూంలోకి వెళుతూ కనిపించాడు.

మూసివున్న బాత్ రూంతలుపు ధడేల్ అని తెరచుకోడం తను ఉన్నాను అని 'సారీ' అనడం వినిపించేయి.

అతని వెనకాలే ఆమెకూడా వెళ్ళి 'ఏం అయినా కావాలా' అంది. 'బాత్‌రూంలో నీళ్ళు పోతున్నాయని నేను వెళ్ళాను' అన్నాడు కిషోర్ లౌక్యంగా.

తను మరో రెండురోజుల్లో వెళ్ళిపోతోందనగా తన గదిలో ఉన్న డ్రెస్సింగ్ టేబిలు స్థానం మారింది.

"ఎందుకు బావా దీన్ని జరిపావు" అంది.

"వాస్తుప్రకారం ఇది ఇక్కడే ఉండాలి" అన్నాడు.

అతని ఇల్లు. తనకు అతనితో ఆర్గ్యూ చేసే అధికారం లేదు. అందుకే బావ ఉద్దేశ్యం ఏమై ఉంటుందా అని ఆలోచించింది.

అర్థం కాలేదు.

అతను కారణం లేకుండా పని చేయడు. దీనిలో ఆంతర్యం ఉండి తీరాలి— అనుకుంటూ తన గది తలుపువేసి— ఏమనిపించిందో తాళం పెట్టే కన్నంనించి ("కీహోల్") నుంచి గదిలోకి చూసింది.

అప్పుడు తెలిసింది బావ ఆపని ఎందుకు చేశాడు.

అద్దంలో గది నలుమూలలా కనిపిస్తూంది.

క్రింద ఉన్న ప్రతీవస్తువు కూడా కనిపిస్తూంది. అంటే తన బావ తన గురించి ఒక పీపింగ్ టామ్‌లా అవుదామనుకున్నాడన్నమాట.

ఇది తన అనుమానం మాత్రమే.

"ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలి" అనుకుంటూ తన గదిలో తలుపు వేసుకుని కూర్చుంది.

తనకు అతను కీహోల్‌లోంచి చూస్తున్నాడన్న అనుమానం రాగానే తన బాగ్‌లో దాచుకున్న కొద్దికారాన్ని కన్నంలోకి విసిరింది.

పది నిముషాల తర్వాత బయటికివచ్చింది.

ఎర్రనైన కన్నుతో బావ.

"ఏం అయింది బావా" అంది

"నలుసు కంట్లో పడింది" అన్నాడు బావ.

రోజులు గడుస్తున్నాయి.

బావ ప్రయత్నాలు ఆపలేదు.

తను రేపటితో వెళ్ళిపోతుంది.

ఆఖరి డెస్‌పరేట్ యత్నంగా ఏం చేస్తాడు బావ.

ఏదో ఒకటి ఇండైరెక్ట్‌గా చేస్తాడు అని ప్రొద్దుటినుంచి ఆలోచిస్తున్న సమయంలో సీత అక్క ఒక ప్యాకెట్‌తో గదిలోకి వచ్చింది.

"ఇంద" అంది.

"ఏమిటి?"

"నువ్వు ఇక వెళ్ళిపోతున్నావుగా. అందుకే మీ బావనుంచి నీకు ఈ గిఫ్ట్" సీత విప్పింది. అందులో చీర ఉంది.

"నేను చీరలు కట్టనుగా" అంది సీత.

"ఇకనుంచి నువ్వు చీరలే కట్టుకోవాలంటున్నాడు బావ"

"ఎందుకట అక్కా"

"అదే హాస్టలులో లంగా జాకెట్టుతో ఉండడం అతనికి ఇష్టం లేదట" అని

"నీకు చీరకట్టడంరాదని నాతో ప్రాక్టీసు చేయించమని కొత్త చీర తెచ్చాడు" అంది ఆమె.

ఆమెకు బావమీద అమితమైన నమ్మకం.

ఆమె దృష్టిలో అతను తన తండ్రిలాంటివాడు.


అతని మాటను వినకపోతే బాధపడుతుంది.

"నేను కట్టుకుంటానులే"

"కాదు నువ్వు ఇప్పుడే కట్టుకుని బావకి కనబడితే అతనికి సంతోషంగా ఉంటుంది."

సీత చీరమడతలు విప్పింది.

అది తన అక్క సర్వసాధారణంగా కట్టుకునే చీరలాంటి చీర. ఆ చీరంటే బావకు చాలా ఇష్టం.






అందుకే అక్క తరచుగా దాన్నే వాడుతూంటుంది.

రెండూ ఒకే చీరలు దీని అర్థం.

వెంటనే సీతకు తను ఈ మధ్యే చదివిన ఒక కథ గుర్తుకువచ్చింది. అందులో యాదృచ్ఛికంగా జరిగింది ఇతను అమలు చేద్దాం అనుకుంటున్నాడు.

తను ఈ ఒక్క రోజు అతన్నించి కాపాడుకుంటే చాలు—అటు తర్వాత బావదాదులే ఉండవు—అనుకుంటూ 'సరే అక్క' అంది.

సీత చీరకట్టుకోగానే ఆమె అక్క 'రా బావకు చూపెడుదుగాని' అంటూ అతని ముందుకు తెచ్చింది.

అన్ని యాంగిల్సులోనూ మా సేదు 'బాగుంది సీత' అని మాత్రం అనగలిగాడు.

అతనికి మాత్రం సీతని వెనుకనుంచి చూస్తూన్నప్పుడు 'అచ్చంగా భార్యలాగే ఉంది. ఈమెకు, ఆమెకు అసలు భేదమే లేదని'' అనిపించింది. అటు తర్వాత సీత స్నేహితులతో కాలేజీకి వెళ్ళిపోయింది.

కిషోర్ సాయంత్రం ఇంటికొచ్చినప్పటినుంచి ఛాన్స్ గురించి ప్రయత్నిస్తున్నాడు.

కానీ, సీతమాత్రం తన భార్య వెంటే వుంది. ఒక్క నిముషం ఆమెని వదిలిపెట్టడం లేదు.

ఏడు అయింది.

ఎనిమిదయింది.

తొమ్మిదయింది.

భోజనాలు అయ్యాయి.

కిషోర్ కళ్ళు సీత చుట్టూ తిరుగుతున్నాయ్ .

క్షణక్షణం అతని డెస్పరేషన్ ఎక్కువవుతూంది.

సీతనుంచి తన భార్యని వేరు చేస్తేనే గాని తనకు చాన్సురాదు.

కాని తన భార్య కొంగుపట్టుకునే తిరుగుతూంది సీత.

ఇంతలో సడన్‌గా ఒక అయిడియా వచ్చింది కిషోర్‌కి.

# ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

వెంటనే కరెంట్ ఉన్న బాక్సు దగ్గరికెళ్ళి ఫ్యూజ్ తీసేసాడు.

ఇల్లాంతా చీకటి.

అతను కరెంటు బాక్సు దగ్గరికెళుతూ సీత ఎక్కడ ఉందో గుర్తుపెట్టుకున్నాడు.

చీకటిలో నడుస్తూ ఆమె మీద పడినట్టు నటించి గట్టిగా ఒకసారి కౌగిలించుకున్నాడు.

అంతే!

అతనికోరిక తీరిపోయింది.

మెల్లగా లేచి కరెంటు బాక్స్ దగ్గరికి నడిచేడు.

కాని చీకటిలో తను తీసిన ఫ్యూజ్ ఎక్కడ పెట్టేడో కనిపించలేదు.

సీతా— అని పిలిచాడు.

''ఏం బావా'' అంది సీత.

''ఒకసారి టార్చి తీసుకురా'' అన్నాడు.

సీత టార్చి తీసుకువచ్చి ఫ్యూజ్ మీద వేసింది. కిషోర్ ప్రక్కకు తీసిన ఫ్యూజ్‌ని యధాస్థానంలో ఉంచేడు.

ఒక్కసారి ఇంట్లో లైటు వెలిగింది.

వెనక్కి తిరిగేడు. అవాక్కయి అలానే నిలబడిపోయాడు.

సీత చీరలో కాదు లంగా వోణీలో ఉంది.

[''ప్రియమిత్రుడు, యూరాలజిస్టు డా. మోహన్‌రాజ్ ఆంధ్రభూమిలో ప్రచురితం అయిన 'కట్టుడుచీర' కథని దురుద్దేశంతో ఎక్స్‌ప్లాయిట్ చేయొచ్చేమో అని వెలిబుచ్చిన అభిప్రాయమే ఈ కథకి స్ఫూర్తి.'']

—వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ✻